మన చౌరాస్తా 4
21.04.2024 ఆదివారం
www.manachourasta.com



## 'చామల'ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- జనగామ డిసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి

**జనగామ, మన చౌరాస్తా :** భువనగిరి పార్లమెంట్ ఎన్నికలో బరిలో ఉన్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షత వహించగా.. కొమ్మూరి ముఖ్య అతిథులుగా కొమ్మూరితో పాటు అసంబ్లీ కోర్డినేటర్ భవానీరెడ్డి, చౌటుప్పల్ ఎంపీపీ వెంకటరెడ్డి హాజరై ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశనిర్ధేశం చేశారు. బూత్ స్థాయిలో ఓటింగ్ శాతం పెరిగేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల్ ప్రధాన కార్యదర్శి గాజె అనిల్ ముదిరాజ్, జిల్లామహిళా అధ్యక్షురాడు బడికె ఇందిరా, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, దూడల సిద్దయ్య, గణిపాక మహేందర్, మహిళా మండల అధ్యక్షురాలు కాముని జయ, కైదాపురం మహేందర్ రెడ్డి, అంబాలా ఆంజనేయులు, గొలుసుల దుర్గేష్, సంకటి యాదగిరి, శివరాత్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బీఆర్ఎస్ పార్టీకి చెందిన బచ్చన్నపేట మండల నాయకులు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు పోచంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పులిగిల్ల కనకయ్య, కర్రె ప్రశాంత్, తెలుకంటి సాయి ప్రదీప్, కత్తుల భాస్కర్, బొమ్మెన అజయ్, బావండ్లపల్లి సంజయ్, తరుణ్, గంధమల్ల నాగరాజు, మంగళంపల్లి అనిల్, పోచంపల్లి శ్రీను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, అల్వాల రమేష్, దేవర కొండ రమేష్, కంటెం కరుణాకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## మద్యం, డబ్బు నివారించాలి

**– ఎన్నికల వ్యయ పరిశీలకులు దిలీబన్**

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా :** ఎన్నికలవేళ ఓటర్లను ప్రభావితం చేసే మద్యం, డబ్బు అక్రమ రవాణాను నివారించాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు ఏ.దిలీబన్ (ఐఆర్ఎస్) అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారులు, ఎన్నికల పర్యవేక్షణ టీమ్ లతో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఎక్సైస్ శాఖ అక్రమ మద్యం రవాణాపై దృష్టి ఉంచాలని ఎన్నికలకు సంబంధించిన వీడియో సర్వలెన్స్, స్టాటిక్ సరవలన్స్, వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. చెక్ పోస్ట్ వద్ద నగదు సరఫరా, మద్యం సరఫరా మీద తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు. అక్రమ మద్యం, నగదు దొరికితే తక్షణమే సీజ్ చేయాలన్నారు. ఎన్నికల ర్యాలీలు, సమావేశాలలో మోడల్ కోడ్ ఉల్లంఘన జరిగినట్లయితే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# దంచి కొట్టిన వాన

- శ్రీపతిపల్లిలో పిడుగుపాటు
- 4.7 సెం.మీ వర్షం నమోదు




**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల్లో శనివారం ఉదయం వర్షం దంచి కొట్టింది. అకాల వర్షంతో రెండు మండలాల్లోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఉదయం 9 గంటల నుంచి దాదాపు రెండు గంటలు ఉరుములు, మెరుపులు, పిడుగులతో భారీ వర్షం కురిసింది. వర్షానికి రైతు కల్లాలలో, కొనుగోలు కేంద్రాల వద్ద పోసిన ధాన్యం నీట మునిగింది. చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట, కృష్ణాజి గూడెం, ఫతేపూర్, శ్రీపతి పల్లి, లింగంపల్లి, మల్కాపూర్ తదితర గ్రామాల్లో వర్షం కురిసినప్పటికీ పల్లగుట్ట తోపాటు పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నీట మునిగింది. స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండ, కొత్తపల్లి, మీదికొండ, జిట్టేగూడం, శివునిపల్లి, చాగల్, రాఘవపూర్, సముద్రాల, ఇప్పగూడెం తదితర గ్రామాల్లో జోరు వాన కురిసింది. దీంతో ఆయా గ్రామాల్లో కోసేందుకు సిద్ధంగా ఉన్న వరి పొలాలు నేలకొరిగాయి. అకాల వర్షం, బలమైన గాలికి చేతికి అందొచ్చిన వరి ధాన్యం నేలపాలై తీవ్ర నష్టం మిగిల్చిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### పిడుగుపాటుతో దుడ్డెలు మృతి..

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో చెట్టుపై పిడుగు పడి చెట్టు రెండుగా చీలింది. ఆ సమయంలో విద్యార్థులందరూ తరగతి గదుల్లో ఉండడంతో ప్రమాదం తప్పింది. స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండలో పిడుగుపాటుకు మారపాక కృష్ణమూర్తికి చెందిన రెండు దుడ్డెలు వృత్తి వాత పడి రైతు నష్టపోయారు.







## తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

- రైతు సమస్యలు పరిష్కారించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

**జనగామ, మన చౌరాస్తా :** అకాల వర్షాలతో తడిసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. శనివారం అడవికేశ్వార్‌లోని వడ్ల కొనుగోలు కేంద్రంలో తడసిన వడ్లను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం పరదలు ( టార్పారిలిన్లు) ఏర్పాటు చేయలేదన్నారు. అదే విధంగా లారిల కొరత ఎక్కువగా ఉందని సమస్య పరిష్కారం చూపడంలో అధికారులు విఫలయం అయ్యారని విమర్శించారు. కొనుగోలు కేంద్రం వద్ద తాలు తొలగించేందుకు మిషన్ ఏర్పాటు చేయలేదన్నారు. రైతు సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఆయన వెంట రైతులు నాను నాయక్, గోపాల్ సుందర్, లక్ష్మి ఉన్నారు

## పల్లె ప్రకృతి వనాలు నిర్వహణ సక్రమంగా ఉండాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్**



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, సంపదవనాల నిర్వహణ సక్రమంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని గోపాల్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, ఉపాధి హామీ పనులు, నర్మెట మండలంలోని గండిరామారం, బొమ్మకూర్ గ్రామ పంచాయతీల్లోని సంపదవనాలను ఆయన పరిశీలించారు. అనంతరం బచ్చన్నపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీటి సరఫరా నిరంతరం అందించాలన్నారు. తాగునీరు అందించే ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. బోరు బావుల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నర్సరీల్లో మొక్కలకు నిరంతరం నీరు అందించాలని, వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 200 మంది కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీల కోసం మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. సంపదవనాల్లో పెద్ద మొక్కలను నాటాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో మొగులప్ప, అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్, డీపీవో పార్ధసారథి, బచ్చన్నపేట ఎంపీడీవో రఘురామకృష్ణ, నర్మెట ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్, ఏపీవో కృష్ణయ్య, టీఏ కరుణాకర్, స్వామి, ఈసీ జగదీష్, పంచాయతీ కార్యదర్శి కవిత, భరత్ కిశోర్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# జనగామ జిల్లా పేరు మార్చడం సరికాదు

**జనగామ, చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ తన మ్యానిపెస్టోలో ఇచ్చిన విధంగా జనగామ జిల్లా పేరును మార్చి సర్దార్ సర్వాయి పాపన్నగా మార్చాలని చూడడం సరికాదని జనగామ జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జనగామ ఎందరో పోరాట యోధులకు జన్మనిచ్చిందన్నారు. ఇక్కడ దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, నల్ల నర్సింహులు, షేక్ బందగి, చుక్క సత్తయ్య ఇలా చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. జనగామ జిల్లాకు ఏ ఒక్కరి పేరు పెట్టినా మిగితా మహనీయులను అవమానించినట్టే అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు తుంగ కౌశిక్, బబ్లూ, వేంపటి అజయ్, శ్రీకాంత్, సల్ల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించాలి

- తాత్కాలిక సర్పంచ్ విష్ణు



**స్టేషన్‌ఘన్‌పూర్, చౌరాస్తా :** గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తాత్కాలిక సర్పంచ్ భూర్ల విష్ణు కోరారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం శివునిపల్లి గ్రామ సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ శివునిపల్లి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు. ఎవరు ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే తనకు సర్పంచ్‌గా అవకాశం లభించిందన్నారు. సహకరించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇన్ని నెలలు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణతో పాటు సమస్యలను పరిష్కరించేందుకు సహకారం అందించాలని కోరారు. గ్రామ సభలో అధ్యక్ష స్థానంలో ఉన్న తన మాట దిక్కరించి అధికారులు సభ మధ్యలో వెళ్లిపోవడం శోచనీయమన్నారు. హైకోర్టు ఇచ్చిన సర్పంచ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లోని వార్డుల్లో స్వయంగా పర్యటించి సమస్యల సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో గ్రామ పంచాయతీలో అవినీతికి పాల్పడిన అధికారుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ కారణంతో ఆగిన పనులను పూర్తి చేస్తానన్నారు. ఇదిలా ఉండగా ఎస్టీ రిజర్వేషన్ సర్పంచ్ కాగా నువ్వెలా ఎలా సర్పంచ్ అవుతావని కొంతమంది గ్రామస్తులు గ్రామ సభను బహిష్కరిస్తున్నామని చెప్పి బయటకు వెళ్లారు. ఈ క్రమంలో అధికారులు, గ్రామస్తులకు మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కార్యదర్శి శ్రీకాంత్, సుమలత గ్రామస్తులు కూరేల్లి కృష్ణమూర్తి, తోట రమేష్, భూర్ల రాజు, చిగురు విజయ్, కొలనుపాక శరత్ కుమార్, మేకల మల్లేశం, చిగురు కృష్ణమూర్తి, అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

**హనుమకొండ, చౌరాస్తా :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపై కెలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీలకు వినతి పత్రాలను అందించారు. ప్రజావాణిలో 95 దరఖాస్తు వచ్చినట్టు అధికారులు తెలిపారు.



# జనగామలో 50 దరఖాస్తులు



**జనగామ, చౌరాస్తా :**
నగామలో నిర్వహించిన ప్రజావాణిలో 50 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్లు పర్మార్ పింకేష్ కుమార్, సుహాసిని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

- తరిగొప్పుల మండలం అక్కిరాజపల్లికి చెందిన చెందిన స్వరూప నిరుపేద కుటుంబానికి చెందిన తమకు ఇల్లు లేదని పేర్కొన్నారు. తమ డబుల్ బెడ్ రూం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు.
- రఘునాథపల్లి మండలం, గబ్బెటకు చెందిన సంధ్య తన భర్త మరణించారని, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.
- స్టేషన్ ఘన్‌పూర్ మండలం తాటికొండకు చెందిన బొల్లం శారద తన భూమిని తాటి పోచయ్య, ఆగయ్య అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. ఆ పట్టాను రద్దు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.
- జనగామకు చెందిన ఎడ్ల లక్ష్మి తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. పట్టణానికి పులి శేఖర్ తమ భూమిని అక్రమంగా పట్టా చేసి కబ్జా చేశారని, ఆ పట్టాను రద్దు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.
- బచ్చన్నపేట మండలం ఎద్దులగూడెంకు చెందిన రామచంద్రం తన భూమి యొక్క సర్వే నంబర్ తప్పుగా నమోదు చేశారని, ఆ సర్వే నంబరు మార్చాలని కోరారు. ఇలా తదితర విభాగాలకు చెందిన 50 దరఖాస్తులు వచ్చాయని కలెక్టరేట్ అధికారులు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో పి.రవీందర్ పాల్గొన్నారు.

# వినతులకు పరిష్కారం చూపండి

- బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**వరంగల్, చౌరాస్తా :** ప్రజా వినతులకు పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగంలో 19, 2.హెల్త్ అండ్ సానిటేషన్ 5, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 8, టౌన్ ప్లానింగ్ 33 మొత్తంగా 65 దరఖాస్తులు వచ్చినట్టు బల్దియా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్‌వో డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్‌వో శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, టీపీఆర్‌వో రాజేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.





# ఉమామహేశ్వర ఆలయంలో పూజలు

**జనగామ, చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వర ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామికి భక్తులు అభిషేకం నిర్వహించి, అనంతరం పసుపు, కుంకుమ పూలదండలతో అలంకరణ చేశారు. కార్యక్రమంలో పూజారి రాజేష్ భార్గవ, గుడి కార్యవర్గ సభ్యుడు చుంచు శ్రీకాంత్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# చౌరాస్తా

www.chourasta.com

The Complete News way

Good Morning
Tealangana

కొత్త దారిలో పాత మిత్రుల పరిచయ వేదిక..

## మన చౌరాస్తా..





కాల గర్భంలో కలిసిన చరిత్రకు సాక్షి భూతం..

## మన చౌరాస్తా..

ఆటపాటలు, ఆందోళనల అడ్డా..

## మన చౌరాస్తా..





మది గదిలో దాగిన జ్ఞాపకాల గమనం..

## మన చౌరాస్తా..

ఆలిన్ వన్ కథనాలతో..
మీ ముందుకు వస్తోంది.

# e-ఎడిషన్